www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 06 | అక్టోబర్ | 2026

పేజీలు : 8

## జూనియర్ లెక్చర్లపై వేటు

**-33 మంది విధుల నుంచి తొలగింపు**
**-ఉమ్మడి జిల్లాలో నలుగురు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ ప్రభుత్వం నకిలీ ధృవపత్రాలతో ఉద్యోగం పొందిన జూనియర్ లెక్చర్లపై వేటు వేసింది. తెలంగాణ విద్యాశాఖలో నకిలీ ధృవపత్రాల వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసిన విషయం విధితమే. తప్పుడు ధృవపత్రాలను చూపి ఉద్యోగాలు పొందిన లెక్చర్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపింది. ఈ విచారణ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 33 మందిపై వేటు వేయగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో నలుగురిని విధుల నుంచి తొలగించింది. కేవలం విధుల నుంచి తొలగించడమే కాకుండా దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఖమ్మంజిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మరి కొంత మంది జూనియర్ లెక్చరర్లు తప్పుడు ధృవపత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఖమ్మంజిల్లాలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ లెక్చరర్‌గా పనిచేస్తున్న షేక్ రోషన్‌బీ, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న గంటా కృష్ణపై వేటు వేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ లెక్చరర్‌గా పనిచేస్తున్న షేక్ చాంద్‌పాషా, పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న యాకయ్యపై రాష్ట్ర విద్యాశాఖ వేటు వేసింది.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



**-అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు**
**-విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత**
**-అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఎఫ్‌సిఐ బైపాస్ రోడ్డు, దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ నుండి ఎంబి గార్డెన్స్ వరకు రూ. 1.80 కోట్లతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత గ్యాస్ సిలెండర్లు వంటి ప్రభుత్వ పథకాలు ఖచ్చితంగా అందాలన్నారు. ఇండ్లు

మిగతా 2లో..

## ఆర్టిసిలో ఊపందుకున్న ప్రచారం



**-ఈనెల తొమ్మిదిన ఎన్నికలు**
**-ఖమ్మం రీజియన్‌లో 1789 మంది ఓటర్లు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈనెల తొమ్మిదిన గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ప్రతి ఓటరు రెండు ఓట్లు వేయాల్సి ఉంటుంది. స్థానిక గుర్తింపు, రాష్ట్ర గుర్తింపుకు సంబంధించి కార్మిక సంఘానికి ఓటర్లు ఓటు వేయాల్సి ఉంటుంది. ఖమ్మం జిల్లాలో ఏడు డిపోలతో పాటు ఆర్ఎం కార్యాలయంలో ఉన్న ఓట్లతో కలిపి మొత్తం 1789 ఓట్లు ఉన్నాయి. అత్యధికంగా ఖమ్మంలో 422 ఓట్లు ఉండగా అతి స్వల్పంగా ఇల్లందు డిపోలో 106 ఓట్లు ఉన్నాయి. కొత్తగూడెం డిపోలో 176, భద్రాచలంలో 333, సత్తుపల్లిలో 295, మధిరలో 188, మణుగూరులో 240 ఓట్లు ఉన్నాయి. ఆర్ఎం కార్యాలయంలో 29 ఓట్లు ఉన్నాయి. రాష్ట్ర గుర్తింపుకు గాను ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ కలిసి ఫ్రంట్‌గా పోటీ చేస్తున్నాయి. స్థానిక గుర్తింపుకు సంబంధించి ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మం రీజియన్‌ను ఎన్ఎంయు కేటాయించింది. ఓటర్లు రాష్ట్ర గుర్తింపుకు సంబంధించి బస్సు గుర్తుపైన స్థానిక గుర్తింపుకు సంబంధించి కాగడ గుర్తుకు ఓటు వేయాలని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబు, ఎన్ఎంయు అధ్యక్షులు థామస్ రెడ్డి, ఎన్ఎంయు నాయకులు

మిగతా 2లో..

## రాజకీయాలను దిగజారుస్తున్న బజారు భాష




**-సమస్యల మళ్లింపుకే ఆస్తుల ఆరోపణలు**
**-ప్రజల పాత్ర లేని దిశగా ప్రజాస్వామ్యం**
**-ఐక్య కార్యాచరణ తర్వాతే ఐక్యత**
**-అధికారం ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకు...?**
**-ఐజెయు మీట్ ద ప్రెస్‌లో సిపిఎం నేత తమ్మినేని**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్రంలో అధికార, విపక్ష నేతలు వాడుతున్న బజారు భాష రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గౌరవనీయ భాష ప్రయోగించకుండా నీచ పదజాలం రాజకీయాల్లో సరైంది కాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించుకే భూ కబ్జాలు, ఆక్రమణల వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో తమ్మినేనితో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ నేతల భాష ఆక్షేపణీయమని ఈ భాష సరైంది కాదన్నారు. విమర్శించడానికి ఈ పద్ధతి తగదని ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు సూచించారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య భూ ఆక్రమణలు, అక్రమ సంపాదనలకు సంబంధించి పరస్పర విమర్శల పర్వం సాగుతుందని కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే పథకం ప్రకారం రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాపాలు చేయడంలో రెండు పార్టీలు సమానమేనని రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల భూ వ్యవహారాలకు సంబంధించి బిఆర్ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం అవుతుండగా అధికారం చేతిలో ఉన్న కాంగ్రెస్ కూడా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తుందని ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ భూ ఆక్రమణలపై బిఆర్ఎస్ కార్యాచరణ చేపట్టదని బిఆర్ఎస్ భూ ఆక్రమణలపై అధికార పార్టీ చర్యలకు పూనుకోదని ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకని తమ్మినేని ప్రశ్నించారు. హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ వల్ల కార్యాచరణ లేని బిఆర్ఎస్ వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా

మిగతా 2లో..

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించేటప్పుడు గుడిసెలలో నివసించే నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. డివిజన్లలో అవసరమైన డ్రైన్లు, రోడ్లు, పార్కులు, మంచినీటి వసతి, విద్యుత్ లైన్లు వంటి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు మంజూరు చేయించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పేదరికం నుండి శాశ్వత విముక్తి పొందెందుకు చదువు ఒక్కటే మార్గమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఖమ్మంలో మోడల్ స్కూళ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తూ ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, వసతి, పుస్తకాలు, దుస్తులు అందిస్తుందన్నారు. ఖమ్మం నగరంలో కబ్జాలు, దౌర్జన్యాలు, పోలీస్ కేసుల ఇబ్బందులు లేకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. దసరా పండుగ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి కానుకగా చిలకపచ్చ చీరెల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి ప్రజలంతా తమ వంతు బాధ్యతగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో



పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మహ్మద్ ఖాదర్‌బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఆర్డివో ఎన్. శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అధికారులు, రాయల నాగేశ్వరరావు, నాగండ్ల దీపక్ చౌదరి, బాల గంగాధర్ తిలక్, బానాల లక్ష్మ ణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆర్టిసిలో ఊపందుకున్న ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

మౌలానా తదితరులు ఖమ్మం రీజియన్ పరిధిలోని ఏడు డిపోల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల హక్కులను హరించివేస్తుందని ఆరోపించారు. కొన్ని సంఘాలు యాజమాన్యాలకు తొత్తులుగా మారి కార్మికుల హక్కులను ఫణంగా పెడుతున్నాయని వారు తెలిపారు. ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు తదితర విషయాలకు సంబంధించి ప్రభుత్వం సరైన రీతిలో స్పందించడం లేదని కూటమిని గెలిపించడం ద్వారా మాత్రమే కార్మిక హక్కులు పరిరక్షించబడతాయన్నారు. అశ్వద్ధామరెడ్డి వర్గం గతంలో తెలంగాణలో కార్మికులను మోసం చేసిందని  మరోసారి అశ్వద్ధామరెడ్డి నేతృత్వంలో మోసం చేసేందుకు సిద్ధమయ్యారని వారు ఆరోపించారు. కార్మికులు రాష్ట్ర గుర్తింపు కొరకు ఎంప్లాయీస్ యూనియన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఇండ్ల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలు







**-అడవిని తలపిస్తున్న ఖాళీ స్థలాలు**

**-ఖాళీ స్థలాలను వినియోగంలోకి తేవాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండలంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో ఖాళీగా ఉన్న ఇండ్ల స్థలాలు స్థానికులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఇండ్ల మధ్యలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న స్థలాల్లో పిచ్చి మొక్కలు, పొదలు విపరీతంగా పెరిగి చిన్నపాటి అడవిని తలపిస్తున్నాయి. దీనితో విషపాములు, ఇతర విష జంతువులు సంచరిస్తూ ఇండ్లలోకి వస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2009లో నిరుపేద ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇండ్ల స్థలాలను కేటాయించింది. అయితే కేటాయించిన స్థలాల్లో కొందరు ఇండ్లు నిర్మించుకోగా ఎక్కువ శాతం స్థలాలు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఏళ్ల తరబడి ఎలాంటి నిర్వహణ లేకపోవడంతో ఆయా స్థలాల్లో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరిగి పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తున్నాయి. ఖాళీ స్థలాల్లో పెరిగిన పొదల్లో పాములు, తేళ్లు తదితర విష జంతువులు ఆవాసాలు ఏర్పరుచుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. రాత్రి వేళల్లో ఇండ్ల పరిసరాల్లోకి విష పాములు వస్తుండడంతో చిన్న పిల్లలు, వృద్దులు బయటకు రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంలో రెవెన్యూ  గ్రామ పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఖమ్మం జిల్లా జట్టు

**-43 మంది క్రీడాకారులు ఎంపిక**



**ప్రజాపక్షం/ఖమ్మం :** జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో అండర్ 10, 12, 14 అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఎంపికలకు సంబంధించి 256 మంది బాలబాలికలు హాజరు కాగా వీరిలో 43 మందిని ఎంపిక చేయడం జరిగిందని ప్రతిభా ఆధారంగానే ఎంపిక చేశామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 11 నుంచి కొమరం బీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖమ్మంజిల్లా జట్టు పాల్గొంటుందన్నారు. ఈ ఎంపికల్లో అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ ఎండి గౌస్, అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎం. సుధాకర్, సంఘ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు వేపకుంట్ల విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** రాష్ట్రస్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలకు మండల పరిధిలోని వేపకుంట్ల ఉన్నత పాఠశాలకు చెందిన అరవికట్ల అను ఎంపికయ్యారు. పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అను ఈనెల 10 నుంచి 13 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో  పాల్గొననుంది. ఈ సందర్భంగా హెచ్‌ఎం గాయత్రి, సర్పంచ్ పొట్లపల్లి రమాదేవి రాజా లు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించి గ్రామానికి , జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఏసి ఛైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు రమాదేవి, సుమలత, వెంకనర్సమ్మ, సుశీల, రాణి, కళావతి, మల్లికార్జునరావు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాజకీయాలను దిగజారుస్తున్న బజారు భాష

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకునే భారతదేశంలో ప్రజల పాత్ర క్రమేపి తగ్గిపోతుందన్నారు. ఒకప్పుడు రిగ్గింగులు, ఓట్ల కొనుగోలు, ఇప్పుడు గెలిచిన అభ్యర్థులను కొనుగోలు చేయడం ఏకంగా ఓటింగ్ మిషన్ల ద్వారా ఓట్లను సానుకూలంగా వేయించుకునే పద్ధతికి తెరలేపారన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో బిజెపి 2024లోనే సఫలీకృతమైనట్లు అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పాలన సాగడం లేదని ప్రజల విమర్శకు కనీసం సమాధానం చెప్పే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. ఎవరైనా విమర్శిస్తే దేశద్రోహులుగా ముద్రిస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఎంపికే తప్పుని పద్ధతి ప్రకారం జరగని ఎన్నికల కమిషన్ ఎంపికతో అధికారానికి ఎన్నికల కమిషనర్ దాసోహం అన్నారని ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని తమ్మినేని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పెత్తనం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆ క్రమంలోనే దిమాగి నక్సల్స్ పదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నక్సల్స్ పేరుతో అడవుల్లోని సాయుధులను హతమార్చినట్లు ఆలోచించగలిగి సమాజం కోసం పనిచేసే వారిని దిమాగి నక్సల్స్ పేరుతో హతమారుస్తారా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపి గ్రాఫ్ పడిపోతుందని 2014లో సంక్షేమం, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వచ్చిన బిజెపి 2024 నాటికి మతాన్ని ఎజెండాగా చేసిందని బిజెపి కేవలం టిడిపి, ఇతర మిత్ర పక్షాల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగిందన్నారు. అమెరికాకు మోడీ దాసోహం అంటుండగా అమెరికాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అక్కడి ప్రజలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారని తమ్మినేని తెలిపారు. భారతదేశంలో అవినీతి వ్యవస్థీకృతమవుతుందని ఆయన తెలిపారు. వ్యవస్థీకృతమైన అవినీతి పేద, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టాన్ని, కష్టాలను తెచ్చిపెడుతుందన్నారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టించేందుకే విపక్షంపై ఆరోపణలు చేసి రాద్దాంతం చేస్తుందని చివరకు ఏమి తేల్చలేని స్థితికి దిగజారుతుందన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ కూడా ప్రకటనలకే పరిమితం అవుతుంది తప్ప కార్యాచరణ ప్రకటించడం లేదన్నారు. రాష్ట్రంలో మూడో ఫ్రంట్‌కు అవకాశం లేదని తమ్మినేని తెలిపారు. కమ్యూనిస్టుల సమీకరణ శక్తి తగ్గుతుందన్న ప్రశ్నకు తమ్మినేని సమాధానం ఇస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో వచ్చిన మార్పులు కొంత కారణమని కానీ ప్రజల సమస్యలపై నిరంతర ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు. ఎన్నికల ఫలితాలపై తమ్మినేని మాట్లాడుతూ బలమైన ఎజెండాతో ఎన్నికల్లోకి వెళ్తున్న బూర్జువా పార్టీల ఆర్థిక, వ్యవహారాలు ఎన్నికల సంఘం వ్యవహార శైలితో ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. కాంగ్రెస్‌తో 2024లో పొత్తు చెడిపోవడానికి పాలేరు కారణం కాదని తమ్మినేని స్పష్టం చేశారు. రెండు పార్టీల మధ్య సరైన అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ  ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను కదిలించడం ద్వారా ప్రజా ఉద్యమ నిర్మాణానికి సిపిఎం ప్రాధాన్యతనిస్తుందన్నారు. వామపక్షాల ఐక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఐక్య కార్యాచరణ లేకుండా ఐక్యత సాధ్యం కాదని సిపిఐ, సిపిఎంల మధ్య పార్టీ కార్యక్రమంలోనే తేడా ఉందని దాని సరిచేసుకుంటేనే ఐక్యత సాధ్యమవుతుందన్నారు. విలీనానికి సిపిఎం వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో వ్యవహరిస్తుందని ఇండియా కూటమిలో ఉన్న పార్టీలను సైతం ఓడించేందుకు ప్రయత్నిస్తుందని అదే విషయం కేరళలో స్పష్టమైందన్నారు. జన్‌జీ ఉద్యమం అంతకు ముందు రైతు ఉద్యమం ఈ దేశంలో ఇటీవల కాలంలో అపూర్వ విజయాలు సాధించాయని రైతు ఉద్యమం నల్ల చట్టాలను రద్దు చేయించగలిగితే జన్‌జీ ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేయించిందని ఇప్పుడు ఎన్నికల కమిషనర్ కూడా రాజీనామా చేయాలని లేని పక్షంలో జన్‌జీతో పాటు వామపక్షాలు, కలిసి వచ్చే శక్తులను కలుపుకుని ఉద్యమిస్తాయన్నారు. జన్‌జీ డిమాండ్లు కమ్యూనిస్టుల డిమాండ్లేనని ఆయన తెలిపారు. సిపిఎం నాయకుని హత్యకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి నియోజక వర్గంలో జరిగినప్పుడు ఎవరు హత్య చేశారో తేల్చాల్సిన బాధ్యత ఆయనకే ఉందని హంతకులను అరెస్టు చేయండి అంటూ ఇప్పటికే సిపిఎం పలు ఆందోళనలు చేపట్టిందని ఒక ప్రశ్నకు సమాధానంగా తమ్మినేని తెలిపారు. ఒకరిద్దరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారశైలి కారణంగానే ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక స్థానం ఏకగ్రీవమైందని అది పార్టీ నిర్ణయం కాదన్నారు. ఖమ్మం జర్నలిస్టులు తమ్మినేనిని శాలువతో సత్కరించారు.



# ఆర్టిసి ఎన్నికల్లో ఈయు కూటమిని గెలిపించండి



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసి ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ, ఏఐటియుసి నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, టిఎంయు (థామస్‌రెడ్డి) యూనియన్లకు చెందిన రాష్ట్ర నాయకులు ఖమ్మం డిపోలో ప్రచారం నిర్వహించారు. ఖమ్మం రీజియన్‌లో ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎంయు, టిఎంయు కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని కార్మికుల డిమాండ్లు నెరవేరాలంటే ఖమ్మం రీజియన్‌లో ఎన్ఎంయు కాగడ గుర్తుకు, రాష్ట్ర గుర్తింపుకు సంబంధించి బస్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఆర్టిసి కార్మికులను మోసం చేసిన అశ్వద్ధామరెడ్డి మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని ఆ మోసాలను కార్మికులు తిప్పికొట్టాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాబు, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు థామస్‌రెడ్డి, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఎండి మౌలానా, ఏఐటియుసి, సిపిఐ నాయకులు ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, శింగు నర్సింహారావు, గాదె లక్ష్మి నారాయణ, ఏనుగు గాంధీ, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాటి అప్పారావు, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/ముదిగొండ:** ముదిగొండలోని వృద్ధగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి ఛైర్మన్ కొమ్ము నరసింహారావును పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలియజేసి, ఆలయ అభివృద్ధికి పాలక మండలి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆకాంక్షించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, దేవస్థాన అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. మందవరపు శ్రీనివాసరావు, సీపీఐ పార్టీ కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు, మందవరపు వెంకయ్య, 4వ వార్డు, 14వ వార్డు సభ్యులు తాతా నరేశ్, శ్రీకాంత్, మాజీ ఉప సర్పంచి తాళ్ల శ్రీను, మాదాల యుగేందర్, మాజీ వార్డు సభ్యుడు కట్టకూరి ఉమారావు తదితరులు సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ఐఆర్‌పై అఖిలపక్ష సమావేశం

**- 8న ఖమ్మం కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లాలని నిర్ణయం**



**ప్రజాపక్షం/ముదిగొండ:** ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ముదిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు సమావేశంలో పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ నెల8న ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కి వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించినట్లు నాయకులు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో ప్రజలు, ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ర్యాలీని విజయవంతం చేసేందుకు మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపూడి బుచ్చిరామయ్య, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సీపీఐ కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు, టీడీపీ మండల కార్యదర్శి రామారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఉమాశంకర్, మధిర నియోజకవర్గ సబ్ ఇంఛార్జి మల్లెల అజయ్, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు ఉసికల రమేశ్, ముదిగొండ సర్పంచి కట్టకూర్ ఉపేందర్, సువర్ణాపురం సర్పంచి పసుపులేటి నాసరయ్య, శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ కొమ్ము నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# గంధసిరిలో ఉచిత పశు వైద్యశిబిరం



**ప్రజాపక్షం/ముదిగొండ:** మండలంలోని గంధసిరి గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్యశిభిరం నిర్వహించారు. గ్రామ సర్పంచి, ఉప సర్పంచులు మల్లెల రామారావు, ఎస్.కే.రఫీ ఈ శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, చూడి పరీక్షలు నిర్వహించడంతోపాటు దూడలకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టారు. వనంవారి కిష్టాపురం పశు వైద్యుడు డా.ఎం.రమేశ్‌బాబు మాట్లాడుతూ..రైతులు గేదెల్లో సకాలంలో ఎదను గుర్తించి, ఎద సూదులు వేయించుకోవాలని సూచించారు. తద్వారా మేలుజాతి దూడల ఉత్పత్తికి అవకాశం ఉంటుందన్నారు. పశువులకు అవసరమైన పోషకాహారం అందించేందుకు బహువార్షిక పశుగ్రాసాలకు సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వర్లు, పశు వైద్య సిబ్బంది అనిత, త్రివేణి, రోహిత్, ఇమ్రాన్‌ఖాన్, గోపాలమిత్రలు అరుణ, నరేశ్, సుమన్, రాము, మస్తాన్‌బాబా, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కార్మికులకు 40 శాతం వాటా ఇవ్వాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాల్లో కార్మికులకు తగిన వాటా కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. 202526 ఆర్థిక సంవత్సర వార్షిక లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించాలని కోరుతూ సోమవారం సింగరేణి వ్యాప్తంగా గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద వినతిపత్రాలు సమర్పించారు. సత్తుపల్లి ఏరియాలో మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు కు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే సంస్థకు లాభాలు వస్తున్నందున, లాభాల్లో వారికి తగిన వాటా అందించాలన్నారు. అలాగే పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, దీపావళి బోనస్, పీఎల్ఆర్ఎస్ తదితర ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ డి.బీమయ్య, పిట్ కార్యదర్శి జి.నరసింహరావు, డి.ప్రసాద్, జి.శ్రీనివాస్, టీ.ఉపేంద్రచారి, వి.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమయానుగుణంగా బస్సు సర్వీసులను నడపాలి

**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఎంకు వినతి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యార్థుల కళాశాలల సమయానికి అనుగుణంగా ఆర్టిసి బస్సు సర్వీసులు నడపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బూర మనోజ్ కోరారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఏన్కూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆర్టిసి డిప్యూటీ మేనేజర్ గౌతమికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బూర మనోజ్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలల నుంచి రాక ముందే ఆర్టిసి బస్సులు నడపడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమయానికి అనుగుణంగా బస్సు సర్వీస్ వేళలను మార్చాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రత్యేక సర్వీసులను నడపాలన్నారు. ఏన్కూరు మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు సమయానికి బస్సు సర్వీసులు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే ఆర్టిసి అధికారులు స్పందించి ఏన్కూరు, తిమ్మరావుపేట, ముచ్చర్ల మీదుగా ఖమ్మం వెళ్లే బస్సు సర్వీసుల సమయాలను మార్చాలన్నారు. సాయంత్రం 4.30కు ఏన్కూరు సెంటర్‌లో బస్సు సర్వీసు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమయానికి అనుగుణంగా బస్సు సర్వీసులను, అదనపు సర్వీసులను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివ మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి సాయి, జిల్లా సమితి సభ్యులు కోటి, ఈశ్వర్, ఏన్కూరు మండల సమితి నాయకులు ఉదయ్, సాయిరాం, సాయికుమార్, కిరణ్, హరీష్ పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఐసీడీఎస్ చేయూత



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకులు షేక్ ఖాదర్ బాబా సతీమణి జక్కుల ఉషారాణి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె ఐసీడీఎస్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహించారు. ఉషారాణి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఐసీడీఎస్ శాఖ తరఫున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.20 వేల తక్షణ ఆర్థిక సాయాన్ని సీడీపీఓ సత్యావతి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ సత్యావతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులను సొంత పిల్లల మాదిరిగా చూసుకుంటూ ఉషారాణి అంకితభావంతో విధులు నిర్వహించేవారని కొనియాడారు. ఆమె మృతి కుటుంబ సభ్యులతో పాటు ఐసీడీఎస్ శాఖకు కూడా తీరని లోటని పేర్కొన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, కమలారాం, రాజ్యలక్ష్మి , అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొని ఉషారాణికి నివాళులర్పించారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా సతీమణి ఉషారాణికి ఘన నివాళి





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి సీనియర్ జర్నలిస్ట్ ఎస్.కె. ఖాదర్ బాబా సతీమణి జక్కుల ఉషారాణి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర నాయకుడు దయానంద్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మన్ రిహానా కమల్ పాషా బేగం, వార్డు కౌన్సిలర్లు, జర్నలిస్ట్ జేఏసీ నాయకులు రాజీవ్ కాలనీలోని ఖాదర్ బాబా నివాసానికి వెళ్లారు. ఉషారాణి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారు, ఖాదర్ బాబాతో పాటు ఆయన కుమారుడు రాహుల్ మున్సీని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉషారాణి మృతి ఖాదర్ బాబా కుటుంబానికి మాత్రమే కాకుండా సన్నిహితులు, మిత్రులు, జర్నలిస్టు వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు గుండె ధైర్యం, మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఉషారాణి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో మాదిరాజు సుధాకర్, షైబుద్దీన్, బివి రామారావు, రామిశెట్టి లక్ష్మణరావు, బాలు, చక్రపు త్రిమూర్తులు, నిమ్మగడ్డ శ్రీకాంత్, అయ్యప్ప, అప్పారావు, బర్రె రామకృష్ణ, గురవయ్య, లింగగిరి రామకృష్ణ, దార్ల సురేష్, శ్రీను, అరుణ్, రాజేష్, మెహారాజ్, కెంపు రాజు, మల్లీశ్వరరావు, దాశోజు వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ నుండి సిడిపిఓ సత్యవతి, సూపర్వైజర్లు సుజాత, కమలారాం, టీచర్లు ఉన్నారు.

# ఎస్సైని పరామర్శించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తిరుమలాయపాలెం సబ్ ఇన్స్పెక్టర్ కూచిపూడి జగదీశ్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా జగదీశ్ ఆరోగ్య పరిస్థితిని, ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల అభిమాని జై చౌదరి, సుడా పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా గ్రంథాల సంస్థ ఛైర్మన్ ఎం.డీ.ఖాదర్‌బాబా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్‌చౌదరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి.. లారీలతో రహదారి దిగ్బంధం...

-సీఎస్‌పీ కాట వద్ద ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
-ప్రధాన రహదారికి ఇరువైపులా లారీల నిలుపుదలతో ప్రమాద ముప్పు
-బొగ్గు ధూళితో ప్రజారోగ్యానికి ముప్పు
-అధికారుల పర్యవేక్షణ ఏది...?
-ఓల్డ్ స్టోర్‌లో పార్కింగ్ ఉన్నా రోడ్డుపైనే లారీల మకాం..!



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు సీఎస్‌పీ కాట సమీపంలోని ప్రధాన రహదారి ప్రజలకు నరక ప్రాయంగా మారిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకవైపు భారీ వాహనాల రాకపోకలు.. మరోవైపు రహదారికి ఇరువైపులా లారీల నిలుపుదల.. దీనికితోడు రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, బొగ్గు ధూళి వాహనం కదిలితే చాలు దుమ్ము మేఘంలా ఎగిసిపడి రహదారిని కమ్మేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం నెలకొంది. ప్రధాన రహదారేనా.. లారీ పార్కింగ్ స్థలమా...? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రహదారికి ఇరువైపులా లారీలను నిలిపివేయడంతో రోడ్డుకు అందుబాటులో ఉన్న వెడల్పు తగ్గిపోతోంది. ఫలితంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు ఇతర అత్యవసర వాహనాలు సైతం వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితి కనిపిస్తోంది.

**పార్కింగ్‌కు స్థలం ఉన్నా.. రోడ్డుపైనే లారీలు ఎందుకు...?**

లారీల పార్కింగ్ కోసం సింగరేణి యాజమాన్యం ఓల్డ్ స్టోర్ ప్రాంతంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ప్రధాన రహదారిపైనే లారీలను నిలిపివేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక పార్కింగ్ ప్రాంతం ఉన్నప్పుడు రహదారిని పార్కింగ్ స్థలంగా మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారిపై లారీలు నిలిపివేయకుండా సింగరేణి సెక్యూరిటీ విభాగం, పోలీస్ శాఖ సమన్వయంతో కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**దుమ్ము కాదు.. ప్రజారోగ్యంపై దాడి...!**

రోడ్డుపై పేరుకుపోయిన బొగ్గు ధూళి, మట్టి, దుమ్ము వాహనాల రాకపోకలతో గాలిలో కలుస్తుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నిరంతరం దుమ్ము ఎగిసే పరిస్థితిని కేవలం ట్రాఫిక్ సమస్యగా కాకుండా ప్రజారోగ్యం, రహదారి భద్రతకు సంబంధించిన అత్యవసర సమస్యగా అధికారులు పరిగణించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో సామాజిక బాధ్యత కలిగిన పౌరుడు కర్నే బాబు రావు సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా మణుగూరు ఎంపిడిఓ కు వినతిపత్రం సమర్పించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులకు స్పష్టమైన డిమాండ్లు సీఎస్‌పీ కాట సమీపంలోని ప్రధాన రహదారిపై క్రమం తప్పకుండా నీటిని చల్లి దుమ్ము ఎగరకుండా చూడాలని కోరారు. రహదారిపై పేరుకుపోయిన దుమ్ము, బొగ్గు ధూళి, మట్టిని యంత్రాల సహాయంతో నిరంతరం తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రహదారికి ఇరువైపులా లారీలను ఇష్టానుసారంగా నిలిపివేయకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఓల్డ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపాలిటీ, పోలీస్, ట్రాఫిక్, సింగరేణి యాజమాన్యం, సెక్యూరిటీ విభాగం మరియు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సూచికలు ఏర్పాటు చేసి, అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు వంటి అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్బంధ రహిత మార్గం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు."ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యను అధికారులు కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలి. దుమ్ము, లారీ పార్కింగ్ సమస్యలకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి" అని కర్నే బాబురావు కోరారు.

# సేవ్ డెమోక్రసీ మార్చ్‌ను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/అశ్వాపురం : ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ ఈనెల 8న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న సేవ్ డెమోక్రసీ మార్చ్ ఫాస్ట్‌ను విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు అశ్వాపురం కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్‌తో పాటు టీడీపీ, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాథమిక ఆధారమని, ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత అవసరమని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో ఓరుగంటి రమేష్ బాబు, గాదె కేశవరెడ్డి, బజ్జవరపు వాసు, రాయపూడి రాజేష్, ఏదెల్లి కమలాకర్, ఇలాసాగరపు కోటేశ్వరరావు, గద్దల నాగేశ్వరరావు, మందేపూడి సాంబశివరావు, పగడాల కరుణాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు బెనోవాలెంట్ చెక్కుల పంపిణీ




ప్రజాపక్షం/బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ భద్రాచలంలో గుర్తింపు సంఘం టీఎన్ టీయూసీ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్, డెత్ బెనోవాలెంట్ చెక్కులను పంపిణీ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల కంట్రిబ్యూషన్‌తో నిర్వహిస్తున్న బెనోవాలెంట్ ఫండ్ నుంచి పెంచిన మొత్తాలతో చెక్కులను అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల బెనోవాలెంట్ ఫండ్ కమిటీ నిర్ణయం మేరకు ఇప్పటి వరకు రూ 1.50లక్షలుగా ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ 2లక్షలకు, రూ 4లక్షలుగా ఉన్న డెత్ బెనోవాలెంట్ ఫండ్‌ను రూ 4.50లక్షలకు పెంచారు. పెంచిన మొత్తాలతో కూడిన చెక్కులను అర్హులైన కార్మికులకు అందజేశారు. గుర్తింపు సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్లు చాంద్ పాషా, వెంకట రామారావు, మురళి, సౌరబ్ ముఖర్జీ, ఫండ్ కమిటీ సభ్యులు పాకాలపాటి దుర్గాప్రసాద్, పీవీ చందు, గాదె రామకోటిరెడ్డి, సముద్రాల అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే గుర్తింపు సంఘం కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు నరేంద్ర, నిరంజన్, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, సర్వేశ్వరరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌కు అభివృద్ధి పనుల జోరు

**రూ.5.50 కోట్లతో 20, 21, 23 డివిజన్లలో పనులకు నేడు శంకుస్థాపన**

ప్రజాపక్షం/సుజాతనగర్: సుజాతనగర్ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్ మూడు గణేష్ తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం, ప్రయాణికుల సౌకర్యాలు తదితర మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మేయర్ మూడు గణేష్ మాట్లాడారు. సుజాతనగర్ పరిధిలోని 20, 21, 23 డివిజన్లలో రూ.5.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మౌలిక వసతులకు ప్రాధాన్యం ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్ల అభివృద్ధి, అవసరమైన చోట డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యుత్, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి ప్రజల రోజువారీ అవసరాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రయాణికులకు బస్సు షెల్టర్‌సుజాతనగర్ ప్రధాన




కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. ఎండ, వానల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఈ సదుపాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే వేపలగడ్డలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కోమరి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్యా దస్రు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు, లావుడియా గోపి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, సుజాతనగర్ టౌన్ సెక్రటరీ బొడ్డు కేశవరావు, సీపీఐ నాయకులు గద్దం రాజేందర్, కోమరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ఉపాధ్యాయులకు సంఘంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి



ప్రజాపక్షం/కూసుమంచి: ప్రభుత్వ పాఠశాలల్లో సీపీఎస్ ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సంఘంలో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ పీఆర్‌టీయూ సీపీఎస్ ఉపాధ్యాయుల బృందం రాష్ట్ర నాయకత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్‌లకు వినతిపత్రం అందజేసి, సీపీఎస్ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో బలంగా ప్రతిబింబించాలని కోరారు. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణతో పాటు సీపీఎస్ ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలను సంఘం ప్రధాన ఎజెండాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. కూసుమంచి మండల అధ్యక్షుడు శీలం ఆంజనేయులు, తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వైరా మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, బత్తుల ఉపేందర్, ముత్యాల ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధికారుల వేధింపులు..?



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయితీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు కొంతమంది అధికారులు ఇబ్బందులు కలిగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంతింటి కోసం అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించాల్సిన అధికారులు, కొలతలు సరిగా లేవని, ఇతర నిబంధనలు పాటించలేదని చెప్పి భయపెడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. లబ్ధిదారుల ఆరోపణల ప్రకారం ఇళ్లను పరిశీలించే సమయంలో వివిధ కారణాలు చూపుతూ డబ్బులు డిమాండ్ చేసి, చివరకు ఇళ్ల ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారన్న సమాచారం ఉంది. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది అధికారికంగా తేలాల్సి ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం పేదల సొంతింటి కలను నెరవేర్చడం కాగా, లబ్ధిదారులకు అనవసరంగా వేధింపులకు గురి చేస్తే పథకం ఉద్దేశమే దెబ్బతింటుందని ప్రజలు అంటున్నారు. ఇళ్ల నిర్మాణం, కొలతలు, ఫోటో అప్‌లోడింగ్ ప్రక్రియపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# జిల్లా కేంద్రంలో మార్చ్‌ఫాస్ట్‌ను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/బూర్గంపాడు: ఎస్ఐఆర్(సమగ్ర ఓటర్ల జాబితా సవరణ)లో నిజమైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే చర్యలను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష పోరాటాన్ని ఉధృతం చేయాలని బూర్గంపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల తొలగింపు ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓటర్లకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ చర్యలపై వారు నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 8న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అఖిలపక్షంగా నిర్వహించనున్న సేవ్ డెమోక్రసీ మార్చ్‌ఫాస్ట్‌లో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వారాల వేణు, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ



అధికార ప్రతినిధి కాకర్ల సత్యనారాయణ, దిశా కమిటీ డైరెక్టర్ బానోత్ మురళీకృష్ణ, అంజనాపురం సర్పంచ్ బానోతు నరసింహ, కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి, పినపాక పట్టీనగర్ సర్పంచ్ బానోతు పద్మ, బిభ్రాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసుపాక రాజేష్, సిపిఎం కమిటీ సభ్యులు పాపినేని సరోజ, అభిధ, రాయల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఇంచార్జి కొట్టి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణ సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాపక్షం/ఇల్లందు: ఇల్లందు పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలో మంచినీటి సమస్య, మురుగుకాలువల శుభ్రత లోపం, కోతులు, వీధి కుక్కలు, దోమల బెడద తీవ్రంగా ఉందని, వీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలపై మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ నబీ, ఎండి జాఫర్, ఎలమంద వాసు, నారపాక వసంత్, రాచపల్లి శ్రీనివాస్, మురళి, గడ్డి శ్రీను, పరకపల్లి రవి, ఎస్‌కే సర్దార్ భాయ్, వైకుంఠం, ఎస్‌కే సాదిక్, దేరంగుల పోశం, మునిగంటి శివ, రాంలాల్ పాసి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు అండగా ఎఐటియుసి



**- లలిత అకాల మరణం తీరనిలోటు**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** కష్టజీవులైన కార్మికుల కుటుంబాలకు సిపిఐ ఏఐటియూసి ఎల్లప్పుడు అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తూ ఇటీవల అకాల మరణం పొందిన ఏఐటియూసి సభ్యురాలు బదుగు లలిత సంతాప సభ సోమవారం రామవరంలోని ఆమె స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పాషా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికురాలిగా నిరంతరం సేవలందిస్తూ కార్మిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న లలిత రమణం తీవ్ర విచారకమని, కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. లలిత భర్త బదుగు భాస్కర్ ఏఐటియూసి ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకునిగా కార్మికుల పక్షాన నిలబడి సేవలందిస్తున్నారని గుర్తు చేస్తూ వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిరుపేదకార్మిక కుటుంబాలకు సంక్షేమ పథకాలు ఉద్యోగ భద్రత కలిపించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, కార్పొరేటర్ హిమశ్రీ, నాయకులు రంగారావు, హరినాధ్ రాజేశ్వరరావు, బదుగు రమేష్ సాయిలు ఉపేందర్ ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 40శాతం కార్మికులకు ఇవ్వాలి



**-జెన్‌కో బకాయిలు రూ 59వేల కోట్లు వెంటనే ఇప్పించాలి**
**-ఏఐటియూసీ ఆధ్వర్యంలో పలు గనులు, కార్యాలయాల వద్ద ధర్నాలు**



**ప్రజాపక్షం/ఇల్లందు :** సింగరేణి 2025,26 ఆర్థిక సంవత్సరం వాస్తవ లాభాలను ప్రకటించి 40శాతం కార్మికులకు లాభాల వాటాగా చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం జేకేఓసీపీ, కేఓసీ, జీఎం కార్యాలయం, ఏరియా వర్క్‌షాప్, సివిల్, ఎస్‌అండ్‌పీసీ, ఏరియా స్టోర్, ఆసుపత్రి వద్ద ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా ఇవ్వడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. సంస్థ లాభాల్లో కార్మికులకు 40శాతం వాటా ప్రకటించి చెల్లించాలని కోరారు. ఉత్పత్తి, కార్మికుల భద్రతకు అవసరమైన మెటీరియల్, పరికరాల కొరత నెలకొనడం ఆందోళనకరమన్నారు. తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సింగరేణికి రావాల్సినట్లు పేర్కొంటున్న రూ 59వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదలైతే సంస్థ ఆర్థిక పరిస్థితి మెరుగుపడి కార్మికులకు పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, దీపావళి బోనస్, పీఎల్‌ఆర్ ఎస్ వంటి ప్రయోజనాలు సకాలంలో అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు మాలోత్ హరిసింగ్, దాట్ల వెంకటేశ్వర్లు, కలవల సిద్ధార్థ్, జక్కుల శ్రీనివాస్, నూనావత్ లచ్చిరామ్, చాంద్‌పాషా, చెరుకు సారయ్య, చిక్కా శ్రీనివాస్, పి యుగేందర్, విజయ్ శ్రీనివాస్, గుగ్గిల్ల శ్రీనివాస్, మంగపతిరావు, కొంటు వీరస్వామి, మేగరాజు, ముఖ్బుల్ షరీఫ్, రావూజీ, గుగులోత్ వీరన్న, రవి, బట్టు రవి, వెంకటరెడ్డి, జర్పుల నరేష్, సంతోష్‌కుమార్, సింధు ప్రియ, రహమత్, రజనీ, స్వరూప, అపర్ణ, మౌనిక, సుమలత, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ అభివృద్ధికి ఐక్యంగా ముందుకు సాగుదాం

**- కేటిపిఎస్ నూతన ప్లాంట్ల సాధన సమితి ఆధ్వర్యంలో**
**- అఖిలపక్షసమావేశంలో సిపిఐ నాయకులు వీసంశెట్టి**



**ప్రజాపక్షం/పాల్వంచ:** స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో పాల్వంచలో మరో రెండు 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ప్లాంట్ల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుదామని దీనికి సిపిఐ మండల పార్టీ సంపూర్ణ సహకారం ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అన్నారు. స్థానిక కేటీపీఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్‌లో పాల్వంచలో నూతనంగా 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు ప్లాంట్లను నిర్మించాలని సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పాల్వంచ పట్టణ, మండల ప్రాంతాల అభివృద్ధిపై, అనుసరించాల్సిన, తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. అనంతరం పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ కూనంనేని ఇప్పటికే కేటీపిఎస్‌లో రెండు 800 మెగావాట్ల కెపాసిటీ కలిగిన కేంద్రాలను నెలకొల్పాలని ప్రభుత్వంతో చర్చించారని చెప్పారు. పలు దఫాలుగా అసెంబ్లీలో సైతం ప్రస్తావించనట్లు పేర్కొన్నారు. ఎన్‌ఎండిసి, ఏపి స్టీల్ పునరుద్ధరణ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలిపారు. ఒకప్పుడు పరిశ్రమలతో కళకళలాడిన పాల్వంచ ప్రస్తుతం ఆనవాళ్ళు కోల్పోయిందన్నారు. పలు ప్రాంతాల నుండి ఉపాధి కోసం పాల్వంచకు వచ్చిన కార్మికులతో నిత్యం బిజీగా ఉండేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన స్థానిక పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. దీనితో పాల్వంచ అభివృద్ధి కుంటుపడిందని దీనిని అధిగమించి పాల్వంచకు పూర్వ వైభవం తీసుకొని రావటానికి ఎంఎల్ఏ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. పాల్వంచ అభివృద్ధికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పోరేటర్లు, సాధన సమితి అధ్యక్షులు, కన్వీనర్ జమ్ముల సీతారాంరెడ్డి, మంగీలాల్, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతోగుకు 6కిమీ ఫార్మేషన్ రోడ్డు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలం దొంగతోగు పంచాయితీ పరిధిలోని దొంగతోగు గిరిజన గ్రామానికి నడిమిగూడెం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సుమారు 6కిమీ ఫార్మేషన్ రోడ్డు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డిమాండ్ చేసింది. గ్రామస్తులతో కలిసి సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు ఈసం శంకరన్న, కొమారం శాంతన్న మాట్లాడుతూ రహదారి సౌకర్యం లేక 40 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉండటంతో గర్భిణులు, రోగులను డోలీలపై తరలించాల్సి వస్తోందన్నారు. విద్యార్థులు, రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫార్మేషన్ రోడ్డుతో పాటు గ్రామంలో అవసరమైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీడీవో ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గొగ్గెల వెంకటేశ్వర్లు, ఈసం సమ్మయ్య, పూనెం మంగమ్మ, ఈసం యనయ్య, చీమల నారాయణ, ఈసం నారాయణ, బచ్చల రమేష్, ఈసం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త.. మురికి కాలువలకు ప్రక్షాళన



**ప్రజాపక్షం/సుజాతనగర్:** కొత్తగూడెం మున్సిపాలిటీ 21a డివిజన్‌లో రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికికాలువలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మేయర్ మూదు గణేష్ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన దగ్గరుండి పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ, పట్టణంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మురికికాలువలను శుభ్రం చేయించే చర్యలు చేపట్టారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పారిశుధ్య సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మురుగును తొలగించి రోడ్లపై పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మురికి కాలువల్లో పూడిక పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని మేయర్ అధికారులను సూచించా రు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు కూడా రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మేయర్ కోరారు.

# గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండలంలోని ప్రభుత్వ, గిరిజనుల కోసం కేటాయించిన భూముల్లో పీసా చట్టం, 1/70 భూ బదలాయింపు నియంత్రణ నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ కరకగూడెం మండల అధ్యక్షులు కలం సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. భట్టుపల్లి గ్రామంలోని కొమరం భీం విగ్రహం సమీపంలో ఆదివాసీల సామాజిక, సాంస్కృతిక, ప్రజా అవసరాల కోసం సర్వే నం.09 లో కేటాయించిన సుమారు ఒక ఎకరం భూమిని శివరాత్రి మధు అనే వ్యక్తి ఆక్రమించి వాణిజ్య భవనాలు నిర్మించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఈ అక్రమాన్ని ప్రశ్నించగా, సంబంధిత వ్యక్తి "మీరేం చేసుకుంటారో చేసుకోండి" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు, సామూహిక వనరులు, సంప్రదాయ హక్కులను రక్షించేందుకు పీసా చట్టం, 1996 మరియు 1/70 నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆదివాసీల హక్కులను కాలరాస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగితే తుడుందెబ్బ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# సీఆర్‌టీలకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్‌టీలకు మినిమం టైం స్కేల్ వర్తింపజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర్కోడు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ ఆళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఆర్‌టీలు సుమారు 20 ఏళ్లుగా ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు సేవలందిస్తున్నారని తెలిపారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీఆర్‌టీలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు మినిమం టైం స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్సీ ఫిట్‌మెంట్‌ను ప్రకటించి వెంటనే అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు నివేదికను ప్రభుత్వం తెప్పించుకోకపోవడం వల్ల ఆయన ఆక్షేపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 50శాతం ఫిట్‌మెంట్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిపిటిఎఫ్ ఆళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య, రవీందర్, లక్ష్మయ్య, బాలకృష్ణ, రవికుమార్, సోమేష్, వెంకన్న, మునికుమార్, లక్ష్మణ్, అశోక్‌కుమార్, నరేష్, పాల్గొన్నారు.

# అనుమానాస్పద రీతిలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/చుంచుపల్లి:** మండలంలోని చుంచుపల్లి తండాకు చెందిన ధరావత్ హరికృష్ణ (37) ఆదివారం అర్ధరాత్రి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. హౌసింగ్ బోర్డు నుంచి చుంచుపల్లి తండాకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలో వాహనం అదుపుతప్పి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో హరికృష్ణ మద్యం సేవించి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా వెళ్తున్న హరికృష్ణ ప్రమాదానికి గురై మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా దాడి చేసి అనంతరం ప్రమాదంగా చిత్రీకరించి ఉండొచ్చని మృతుడి బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోణంలోనూ పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని బంధువులు కోరుతున్నారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదం జరిగిన తీరుతోపాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించాలి

**-ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీజ**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర తనకు పంచాయతీ నుంచి రూ. 1703450 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి, బిసి, డా॥ బిఆర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన బోడా యమున తాను బిటెక్ పూర్తి చేశానని కుటుంబ పరిస్థితుల కారణంగా తనకు ఖమ్మంజిల్లాలో లేదా సమీప ప్రాంతాల్లో ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మామిదాల అనసూర్య తన కొడలి నుంచి జీవన భృతి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జి. వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణికి ముందు అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

**ప్రజాపక్షం/కల్లూరు:** ఏఐటియుసి. ఆసుపత్రి కార్మికులకు గత మూడు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించి కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు ఆసుపత్రి కార్మికులు ఏఐటియూసీ ఆధ్వర్యంలో సోమవారం సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేము రాంబాబు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆసుపత్రి కార్మికులు పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ ,కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి నెల మొదటి వారంలో ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని పేర్కొన్నారు. వేతనాలు పెంపు, ప్రతి నెల ఒకటో తేదీన కార్పొరేషన్ ద్వారావేతనాలు చెల్లింపు, కార్మిక చట్టాల అమలు తదితర డిమాండ్లతో కూడిన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికుల జిల్లా కార్యదర్శి వంశీ నాయక్, కార్మికులు ప్రమోద్, జాన్ బి, రమాదేవి, నాగమణి సురేంద్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/వైరా:** రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెసలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటల కొనుగోళ్లను సక్రమంగానిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం పంటలను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, గుమ్మా రోశయ్య, దాసరి దానియేలు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, పమ్మి అశోక్, ఫణితి శ్రీనివాసరావు, మచ్చా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు మన్నెం హనుమంతరావు, మేడూరి రామారావు, జవ్వాజి అశ్విని, షేక్ సైదా, దార్న రాజశేఖర్, కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, ఐవి నాగేశ్వరరావు, రేవర్ల సత్యం, రేవర్ల మల్లేశ్వరి, బానోతు మురళీకృష్ణ, తాతా నిర్మల, తోటకూర నాగేశ్వరరావు, బిడికె.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికుల హక్కుల కోసం కూటమిని గెలిపించండి



**ప్రజాపక్షం/మధిర:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘః ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మధిర డిపోలో ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డిపో గేటు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కూటమి రాష్ట్ర నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు, నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.మౌలానా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.మౌలానా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, అధ్యక్షులు బిఎస్.రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలో జేఏసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, అరుణకుమారి, ఎం.రామచంద్రరావు, నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్ఆర్‌కె.రావు, ఆర్.తిరుపతిరావు, ఆళ్ల శంకర్‌రావు, డిపో కార్యదర్శి కె.ఉపేందర్‌రెడ్డి, జి.రామిరెడ్డి, మధిర డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, రామకృష్ణ, సత్యనారాయణ, హరికృష్ణ, రహీం, అబ్బాస్‌మియా, షాకీర్, సాయికుమార్, రాధిక, శివమ్మ, జయమ్మ, అరుణకుమారి, విశ్వనాథం, అంజయ్య తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## కెఎంసిలో మహిళా లాంజ్ ఏర్పాటు

**-మహిళల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు, మహిళా సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేకంగా మహిళా లాంజ్‌ను ఏర్పాటు చేశారు. మహిళా ఉద్యోగులు విధులు నిర్వహించే సమయంలో కొంత సమయం విశ్రాంతి తీసుకోవడంతో పాటు తమ పిల్లలను వెంట తీసుకు వచ్చే సందర్భాలలో వారికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా మహిళా లాంజ్‌ను రూపొందించారు. మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశ్రాంతి, భోజనం, పిల్లల సంరక్షణకు అవసరమైన సదుపాయాలు కల్పించారు. మహిళా ఉద్యోగులు తమ విధులను మరింత ప్రశాంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ లాంజ్‌ను ఏర్పాటు చేశారు. మహిళల సౌకర్యం మా ప్రాధాన్యత అనే లక్ష్యంతో మహిళా ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకు రావడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి వినోద్‌కుమార్ సోమవారం వైరా మండలంలో పర్యటించి చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిరిపురం, స్టేజి పినపాక గ్రామ పంచాయతీల్లో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి అర్హతలను పరిశీలించారు. చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హత ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. దరఖాస్తుదారుల కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి, ఇతర వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి పెన్షన్ అందేలా, అనర్హుల దరఖాస్తులను నిబంధనల ప్రకారం గుర్తించేలా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందికి దరఖాస్తుదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించి, అర్హతల సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

## గంజాయి కేసులో ముగ్గురికి మూడేళ్లు జైలు శిక్ష

**ప్రజాపక్షం/మధిర:** గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా సెషన్స్ విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2024 ఆగస్ట్2న ఒడిశాల నుండి 2.5 కిలోల గంజాయిని అక్రమంగా తరలించే క్రమంలో మధిర పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటనపై మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 133/2024గా కేసు నమోదైంది. ఎన్‌డిపిఎస్ చట్టం 1985లోని సెక్షన్ 8(సి) రెడ్ విత్ 20బి(ii)బి క్రింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో మధిరకు చెందిన కళ్యాణపు వంశబుు(20), తమ్మిశెట్టి కిషోర్(19) రెంటపల్లి మహేష్ ఆనంద్(20) నిందితులుగా ఉన్నారు. విచారణలో వీరిపై నేరం రుజువు కావడంతో ముగ్గురికి మూడేళ్ల పాటు జైలు శిక్షణతో పాటు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. కేసు దర్యాప్తును ఇన్స్‌పెక్టర్లు దోమల రమేష్, డి.మధు నిర్వహించగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శతర్‌కుమార్‌రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసులో సమర్థవంతంగా విధులు నిర్వహించిన కోర్టు లైజన్ అధికారి ఎస్ఐకె.శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ నాగేశ్వరరావు, హోంగార్డ్ అయూబ్‌ను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అభినందించారు.

## ఇంటెలిజెన్స్ ఏఎస్సైగా మహమ్మద్ సలీం



**ప్రజాపక్షం/మధిర:** మధిర ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన మహమ్మద్ సలీం పదోన్నతి పొం ది అసిస్టెంట్ సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా నియమితులయ్యారు. పదోన్నతి అనంతరం మధిర ఇంటెలిజెన్స్ విభాగంలోనే ఏఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, సమర్థత ను కనబరిచినందుకు ఆయనకు ఈ పదోన్నతి లభించిందని సహచరు లు పేర్కొన్నారు. మధిర ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, సమా చార సేకరణలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని తెలిపా రు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సహచర సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు మహమ్మద్ సలీంను అభినందించి, నూతన బాధ్యతల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మధిరలోనే తిరిగి బాధ్యతలు స్వీకరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**- తెలంగాణ రక్షణ సేన**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రభుత్వాస్పత్రిలో ఇన్ పేషన్ అవుట్ పేషంట్ రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించి మౌళిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు సముద్రాల క్రాంతికుమార్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని టిఆర్ఎస్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఆ స్పత్రిలో వైద్య సేవలు, బెడ్ల లభ్యత మౌళిక సదుపాయాలు పారిశుద్య పరిస్థితులు తాగునీరు తదితర అంశాలపై రోగులను వారి సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఆస్పత్రి సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న, కమల గాయత్రి సురేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసనకు అనుకూల వాతావరణం కల్పించాలి



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పరీక్షల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, పోషకాహారం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ1 పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. వివిధ తరగతుల విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును గమనించి, వారు రాస్తున్న ప్రశ్నపత్రాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల అభ్యసన స్థాయి తదితర వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో మొత్తం 73 మంది విద్యార్థులు ఉండగా, సోమవారం 62 మంది విద్యార్థులు హాజరైనట్లు ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థుల హాజరు శాతం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, 'మన ఊరుమన బడి' కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చేపట్టిన పనులు, వాటి ప్రస్తుత పరిస్థితి, విద్యార్థులకు వాటి ద్వారా కలుగుతున్న ప్రయోజనాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రీప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ 14 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలుసుకున్న ఆయన, వారికి అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులకు నూతనంగా అందించనున్న ఏకరూప దుస్తులను పరిశీలించారు. వారి వయస్సుకు అనుగుణంగా విద్యాబోధన జరుగుతున్న తీరును, చిన్నారులకు కల్పిస్తున్న అభ్యసన వాతావరణాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు ఆటల ద్వారా ఉల్లాసంగా నేర్చుకునేలా పాఠశాలలో ఏర్పాటు చేసిన బొమ్మలు, ఆట వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదుల్లో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని, ఆటలు, బొమ్మలు, ఇతర అభ్యసన సామగ్రిని వినియోగిస్తూ చిన్నారుల్లో ఆసక్తిని పెంపొందించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న పోషకాహారంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఉదయం 11 గంటలకు రాగిజావ, అనంతరం మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు ఉపాధ్యాయులు వివరించారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ, ఆహార పదార్థాలు, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను వంట నిర్వాహకురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అభ్యసనకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి హాజరు, విద్యా ప్రమాణాలు, ఆరోగ్యం, పోషకాహారంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ జుంకీ లాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్



# ఏరియా ఆస్పత్రికి రూ.15 లక్షల పరికరాలు



ప్రజాపక్షం/భద్రాచలం : నాలుగు రాష్ట్రాల కూడలి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి రూ.15ల విలువైన వైద్య పరికరాలను ఐటిడిఏ నిధుల నుంచి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ తెల్లం వెంకట్రావుతోపాటు ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రికి అవసరమైన ఆధునిక పరికరాలు సమకూర్చడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు చక్కటి వైద్య సేవలు అందుతాయన్నారు. భద్రాచలం ఏరియా ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. అందించిన వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకుని రోగులకు మెరుగైన సేవలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్ఓ డా. సైదులు, సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, వైద్యులు జగదీష్, మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### - కలెక్టరేట్ ముందు ఏఐటియూసి ధర్నా



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్రపిలుపులో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్రకార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సొంత నిధులతో కేంద్రాలను నడపలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా నెలకు రూ.18వేల వేతన పెంపును వెంటనే అమలు చేయాలన్నారు. దసరా పండుగ సెలవులు కేంద్రాలకు మంజూరు చేయడంతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నాయకులు వెల్పుల మల్లికార్జున్, భూక్యా శ్రీనివాస్, గోనె మణి, రెడ్డి అరుణ, భూక్యా లలిత, విజయ, భారతి, సంధ్య, ప్రమీల, చిన్నారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ గిరిజనులకు ప్రభుత్వ పథకాలు

### - గిరిజన దర్బార్ వినతుల పరిష్కారానికి కృషి
### - ఐటిడిఏ పిఓ రాహుల్



ప్రజాపక్షం/భద్రాచలం : అర్హతగల ప్రతీ గిరిజన కుటుంబానికి ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వపథకాలు అందించేందుకు కృషి చేస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పరిధిలోని మండలాల నుండి తరలివచ్చిన గిరిజనుల నుండి ఆయన వినతి పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వాటిని పరిశీలించిన పిఓ సంబంధిత అధికారులకు పరిష్కరించేందుకు అందజేశారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ వ్యయప్రయాసలకోర్చి గిరిజనులు సుదూర ప్రాంతాల నుండి ఇక్కడి దాకా వచ్చిన వినతులు సమర్పిస్తుంటారని, వారి నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా గిరిజన దర్బారులో వచ్చిన ప్రతీ దరఖాస్తును అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. పరిష్కరించేందుకు వీలుగాని వినతులపై తక్షణమే సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. అదే విధంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో వచ్చిన వినతులను కలెక్టర్ మ్రినాళ్ శ్రేష్ఠ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజు, గురుకులం ఆర్సిఓ అరుణకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.

**ఐడిఓసిలో :** ప్రజావాణి వినతులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన పలు మండలాల నుండి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దని, ప్రతీ విన్నపాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం





ప్రజాపక్షం/ఇల్లందు: ప్రయాణికుడు బస్సులో మర్చిపోయిన రూ 5వేల నగదు, విలువైన పత్రాలతో కూడిన కవర్‌ను భద్రపరిచి తిరిగి అప్పగించి ఇల్లందు ఆర్టీసీ డిపో కండక్టర్ వెంకటేశ్వర్లు నిజాయితీ చాటుకున్నారు. పది రోజుల క్రితం ఇల్లందు, కొత్తగూడెం సర్వీసులో ఓ ప్రయాణికుడు కవర్‌ను బస్సులోనే మరిచిపోయి వెళ్లిపోయాడు. డ్యూటీ అనంతరం బస్సును తనిఖీ చేస్తున్న వెంకటేశ్వర్లుకు కవర్ కనిపించడంతో వెంటనే డిపో మేనేజర్ వి సుభాషిణికి అప్పగించారు. పత్రాల ఆధారంగా ప్రయాణికుడి వివరాలు సేకరించి వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో సమాచారం పంచడంతో అతడి ఆచూకీ లభించింది. ఈ మేరకు ఇల్లందు డిపోలో సూపర్‌వైజర్ సునీత, భద్రతా సిబ్బంది సమక్షంలో కవర్‌ను ప్రయాణికుడికి అందజేశారు. నగదు, పత్రాలు సురక్షితంగా తిరిగి అందడంపై ప్రయాణికుడు కండక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వర్లు చూపిన నిజాయితీ ఆర్టీసీకి మంచి పేరు తెచ్చిందని డిపో సిబ్బంది, ప్రయాణికులు అభినందించారు.

# రగ్బీలో రాణించిన ఎంజేపీ కూసుమంచి విద్యార్థులు



ప్రజాపక్షం/కూసుమంచి: ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అక్టోబర్ 5న జరిగిన జిల్లా స్థాయి రగ్బీ యు 14, యు 17, ట్రైయాథ్లాన్ పోటీల్లో నాయకునిగూడెంలోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. యు 17 విభాగంలో ఏ నాగరాజు(10వ తరగతి), ఎస్ అశ్వంత్(9వ తరగతి), యు 14లో కె యశ్వంత్, మహేష్, ఎం యశ్వంత్ ప్రతిభ చూపారు. యు 14 ట్రైయాథ్లాన్‌లో కె యశ్వంత్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులను ఖమ్మం జిల్లా బీసీ గురుకులాల ఆర్సీఓ సిహెచ్ రాంబాబు, ప్రిన్సిపాల్ పి మల్లయ్య, ఏటీపీ ప్రేమలత, వ్యాయామ ఉపాధ్యాయులు బి నరసింహ, టి భాస్కర్ అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికులకు 40 శాతం లాభాల వాటా ప్రకటించాలి



ప్రజాపక్షం/మంచుపల్లి: కార్మికులు చెమటోడ్చి సాధించిన లాభాల్లో 40 శాతం వాటాను వెంటనే ప్రకటించి చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి వ్యాప్తంగా గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద కార్మికుల సమస్యలపై యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం, కార్పోరేట్ ఏరియాలోనూ వినతిపత్రాలు అందజేశారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తికి కార్మికుల శ్రమ కీలకమని, వారి కృషితో సంస్థకు లాభాలు వస్తున్నప్పుడు ఆ లాభాల్లో కార్మికులకు తగిన వాటా ఇవ్వడం యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో కొనసాగిన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గుర్తింపు పొందిన కార్మిక సంఘంతో చర్చించి లాభాల వాటాను ప్రకటించాలని కోరారు. అదేవిధంగా సింగరేణిలో ఉత్పత్తి, కార్మికుల భద్రతకు అవసరమైన మెటీరియల్, పరికరాల కొరత ఏర్పడుతున్నట్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మెటీరియల్ కొనుగోలుకు నిధుల కొరత ఉందని యాజమాన్యం పేర్కొనడం ఆందోళనకరమన్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనతోపాటు కార్మికుల ప్రాణ రక్షణకు అవసరమైన పరికరాలు, మెటీరియల్‌ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో కార్మికులకు చెల్లించాల్సిన పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, దీపావళి బోనస్, పీఎల్ఆర్ఎస్ వంటి ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించాలని కోరారు. చెల్లింపుల్లో జాప్యం జరిగితే కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని తెలిపారు. సింగరేణికి తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ఏఐటీయూసీ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఆ బకాయిలను వెంటనే సింగరేణికి ఇప్పించాలని డిమాండ్ చేసింది. బకాయిలు వసూలైతే సంస్థ ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడంతోపాటు ఉత్పత్తి, భద్రతకు అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేయడం, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించడం సాధ్యమవుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి, జక్కుల గట్టయ్య, ఉపాధ్యక్షులు కత్తెర్ల రాములు, క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, ఆఫీస్ బేరర్స్ గుమ్మడి వీరయ్య, హీరాలాల్, హుమాయూన్, ఎస్.నాగేశ్వరావు, నాగయ్య, నితిన్, పిట్ కార్యదర్శులు భూక్య రమేష్, మధుకృష్ణ, కమల్, సురేందర్, మెంగన్ రవి, కోటి, నరేష్, సుధీర్, అంజనలక్ష్మి, రమేష్, మల్లికార్జున్, శ్యాం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌సాగర్ కాలువ ఇనుప పైపుల చోరీ కేసులో ఆరుగురు అరెస్ట్





ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వాయిపాడు బంజారా శివారులో రాజీవ్ సాగర్ ప్రాజెక్టుకు చెందిన ఇనుప పైపుల చోరీ కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు సీఐ ఎల్లయ్య తెలిపారు. ఇరిగేషన్ ఏఈఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నమ్మదగిన సమాచారంతో తనిఖీలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో పోడియం అనిల్‌కుమార్, కురుసం రాంబాబు(సర్వాయిపాడు బంజారా), బోళ్ల నరసయ్య, కుంట శ్రీను, తడకమళ్ల ప్రసాద్(అశ్వాపురం), కారం నరేష్(కొత్త సూరారం) కలిసి రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు చెందిన ఇనుప పైపును గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి, విడిభాగాలను తరలిస్తున్నట్లు వెల్లడైనట్లు సీఐ తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించిన అనంతరం మణుగూరు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మద్దతు ధరకు పత్తి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి



**-జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కనీస మద్ధతు ధరకు కొనుగోళ్లు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖాధికారులతో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. పత్తి సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి, కొనుగోలు కేంద్రాలు, రైతుల నమోదు, నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, వెయిమెంట్, చెల్లింపులు, భద్రత తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026 27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) క్వింటాకు రూ. 8667గా నిర్ణయించిందన్నారు. గత సీజన్‌లో రూ. 8,110 ఉండగా ప్రస్తుతం రూ. 557 పెంచినట్లు తెలిపారు. మీడియం పత్తికి క్వింటాకు రూ.8267, లాంగ్ స్టేపుల్ పత్తికి క్వింటాకు రూ.8667 మద్దతు ధరగా నిర్ణయించబడిందన్నారు. ఖమ్మంజిల్లాలో ఈ ఏడాది 235637 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి కొనుగోళ్లలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషించాలన్నారు. నిజమైన పత్తి రైతులను గుర్తించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. కౌలు రైతులను తాత్కాలికంగా డేటాబేస్‌లో నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. పత్తి సాగు చేస్తున్న రైతుల వివరాలను ఎన్ఐసి ద్వారా కపాస్ కిసాన్ యాప్‌కు బదిలీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పత్తి కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవరమైన అంతర్ జిల్లా మ్యాపింగ్ ప్రతిపాదనలను ముందుగానే ఖరారు చేసి సిసిఐ పరిశీలనకు పంపాలన్నారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావడానికి ముందే తేమ శాతాన్ని పరిశీలించుకునేలా జిల్లాలో 128 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. సిసిఐ అధికారులు పత్తి కొనుగోలు స్లాట్లను, ప్రారంభ వివరాలను కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులకు ముందుగానే అందించాలన్నారు. ఈ ఏడాది పత్తి కొనుగోళ్ల కోసం ఎనిమిది జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, వైరాప్రాంతాల్లో నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్లకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిన్నింగ్ మిల్లుల్లో అగ్నిమాపక భద్రతా పరికరాల తనిఖీలను పూర్తి చేయాలన్నారు. వేయింగ్ బ్రిడ్జిలను తరచూ తనిఖీలు చేస్తూ ఖచ్చితమైన తూకం జరిగేలా చూడాలన్నారు. రవాణా సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కనీస మద్దతు ధర ప్రయోజనాలను పొందెందుకు రైతులు ఆధార్ ఆధారిత ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సిసిఐ, అగ్నిమాపక, పోలీస్, రవాణా శాఖాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొత్తగూడెం పేరు పెట్టాలి

**-అఖిలపక్షం నేతల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం రెవెన్యూ పరిధిలో టిటిడి ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కళ్యాణ మండపం, ఇతర నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలపై కొత్తగూడెం పేరు పెట్టాలని, 14, 15 డివిజన్ కొత్తగూడెంకు చెందిన అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్షం నేతలు పగడాల మల్లేష్, యర్రబోయిన గోవిందరావు, చేతుల నాగేశ్వరరావు, మొర్రిమేకల కోటయ్య, రావుల హన్మంతరావు ల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం రెవెన్యూ పరిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కళ్యాణ మండపం తదితర నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. ఈ నిర్మాణాలకు సంబంధించి పత్రిక, ఇతర ప్రసార మాధ్యమాలలో ఆ ప్రాంతాన్ని అల్లిపురం పేరుతో పేర్కొంటున్న విషయం స్థానిక ప్రజల దృష్టికి వచ్చిందన్నారు. వాస్తవానికి దేవాలయ నిర్మాణం జరుగుతున్న స్థలం పిబి నగర్ ప్రాంతం, సంబంధిత భూముల సర్వే నెంబర్లన్ని కొత్తగూడెం రెవెన్యూ పరిధిలో ఉన్నాయన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో నిర్మిస్తున్న ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన ఆధ్యాత్మిక కట్టడాలకు అల్లిపురం పేరును మాత్రమే ప్రస్తావించడం వల్ల స్థానిక ప్రజల్లో అసంతృప్తి నెలకొంటుందన్నారు. ఇది కొత్తగూడెం ప్రాంత ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశంగా మారిందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను, వాస్తవ రెవెన్యూ పరిధిని పరిగణలోకి తీసుకుని టిడిపి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయం, ఇతర నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలు, ప్రారంభోత్సవాలకు సంబంధించి, అధికారిక రికార్డులు, ప్రచార ప్రకటనలు, ఇతరత్రా అన్ని సందర్భాల్లో కొత్తగూడెం లేదా కొత్తగూడెం అల్లిపురం రోడ్డు అనే పేరును స్పష్టంగా పొందుపర్చాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని కొత్తగూడెం ప్రాంత ప్రజలు, అఖిలపక్షం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక పెద్దల సమక్షంలో చర్చించి ఏకాభిప్రాయంతో తీర్మానించడం జరిగిందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇట్టి విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి కొత్తగూడెం ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాకనబోయిన నాగేశ్వరరావు, పల్లెబోయిన పుల్లారావు, బొమ్మిశెట్టి లక్ష్మినర్సయ్య, పొదిల ఉపేందర్, యర్రబోయిన వెంకటయ్య, నాగటి శేషయ్య, పర్వత సైదులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, పొదిల రామారావు, బొమ్మిశెట్టి భాస్కర్, చామకూరి శంకర్, పగడాల వెంకటేశ్వర్లు, చిర్రా శంకర్, దంతాల నాగరాజు, షేక్ మీరా, లింగనబోయిన దాసు, బండ్ల వెంకటేశ్వర్లు, కర్రి కృష్ణ, వెంకట నారాయణ, అమరయ్య, శ్రీను, అనంతరాములు పాల్గొన్నారు.

# ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పండి

**-ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలుపు మాదే : బిఆర్ఎస్**




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఓటుతో పట్టభద్రులు కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని బిఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల్లో పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో గెలుపు మాదేనని బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. సోమవారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తుందని ప్రజల అవసరాలను తీర్చకుండా, సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నేటికి అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ యువత ఈ ప్రభుత్వం ఆగ్రహంతో ఉందని ఓట్లు వేయడానికి వస్తే నిలదీసేందుకు యువత సిద్ధంగా ఉందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్స్ అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మూడు జిల్లాల్లో 32 మంది ఎంఎల్‌ఎలు, ఐదుగురు ఎంపిలు ఉండి కూడా ఏమి చేయలేకపోతున్నారని కనీస అభివృద్ధి లేదన్నారు. తనను సంప్రదించకుండానే అభ్యర్థిత్వం ప్రకటించారని స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బిఆర్ఎస్ నేతలు తెలిపారు. అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓడిస్తామని పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపు బిఆర్ఎస్‌దేనని వారు స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సిలు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, తాతా మధుసూదన్, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, చంద్రావతి, మాజీ జెడ్పి ఛైర్మన్ కమల్‌రాజు, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి, ఆర్‌జెసి కృష్ణ పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఐ కరుణాకర్



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రఘునాథపాలెం సిఐగా కరుణాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐగా పనిచేస్తున్న కరుణాకర్ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సిఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్‌ను ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది, పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతనకల్లులో అయ్యప్పస్వామి ఆలయ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/తల్లాడ :** మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో ఈనెల 16న నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా తెలంగాణ డిప్యూటీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారిని ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రుద్రాక్ష నర్సింహాచారి, గౌరవ అధ్యక్షులు గంటల వెంకటాచారి లు మర్యాదపూర్వకంగా కలిసి ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ విశేషాలను, కార్యక్రమాల వివరాలను ఆయనకు వివరించి తప్పక హాజరు కావాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, దుండేటి వీరారెడ్డి, జోసెఫ్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా మంచి నాణ్యత గల పత్తి రూ. 7,500 నుంచి రూ. 8వేల వరకు ఉంటుందని కొనుగోలు కేంద్రం యజమాని షేక్ నిజాముద్దీన్ తెలిపారు. తల్లాడ సొసైటీ ఆవరణలో పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు ప్రసాద్‌బాబు, బచ్చే, వెంకటేశ్వర్లు, మండల వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

## తిరుగులేని శక్తిగా జనసేన ప్రభంజనం



**ప్రజాపక్షం/తల్లాడ :** తెలంగాణలో పట్టభద్రులు, నిరుద్యోగ యువత, ఉద్యోగులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, వారి తరుపున శాసన మండలిలో గళమెత్తుతా మని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ హెల్త్ డైరెక్టర్, ఎంఎల్‌సి అభ్యర్థి గడల శ్రీనివాసరావు తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలోని తల్లాడ పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఉచిత ఓటర్ల నమోదు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తనను గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థిగా ఎంపిక చేయడం ప్రజలకు సేవ చేసేందుకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు. సాధారణ ఎన్నికల్లా కాకుండా పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తిరిగి కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ ఇంచార్జి రామకృష్ణ, తల్లాడ ముఖ్య నాయకులు రాజేష్, వెంకట్, ఉపేంద్రలతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువజన నాయకుడు నాగరాజు



**ప్రజాపక్షం/కూసుమంచి:** లోక్య తండాకు చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్య నాగరాజు బీఆర్ఎస్‌లో చేరారు. ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్ఏ కందాల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, జిల్లా పార్టీ నాయకుడు తరపున బాలాజీ, మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం/చింతకాని:** మండలంలోని నామవరం గ్రామానికి చెందిన ఏఐటీయూసీ గ్రామ నాయకుడు బంధం కిషోర్ దశదిన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ మదుపల్లి భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషోర్‌తో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తుచేసుకున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు, సొసైటీ డైరక్టర్ రామారావు, బండి వీరయ్య, రామూర్తి, కుక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.